పులులకు భద్రత



- కుమరం భీం టైగర్ రిజర్వు ఏర్పాటుకు చర్యలు
- కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటిస్తూ అటవీశాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ
- ఇక కవ్వాల్ టైగర్ రిజర్వు, తడోబా-అంధారి టైగర్ రిజర్వుతో అనుసంధానం
- జిల్లా విస్తీర్ణం 1,49,288.88 హెక్టార్లుగా గుర్తింపు

కాగజ్‌నగర్, మే 31 (ఆంధ్రజ్యోతి): పెద్దపులుల సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖ కీలక నిర్ణయం తీసుకున్నది. చాలాకాలంగా ప్రతిపాదనలో ఉన్న కుమరం భీం టైగర్ కన్జర్వేషన్ రిజర్వును ఎట్టకేలకు ఏర్పాటు చేస్తూ శుక్రవారం అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ డివిజన్ల పరిధిలోని 1,49,288.88 హెక్టార్ల ప్రాంతాన్ని కన్జర్వేషన్‌గా ప్రకటించారు. ఈ రిజర్వు విస్తీర్ణం పరంగా చూస్తే1492.88 చదరపు కిలో మీటర్లు ఉంది. 78 రిజర్వే ఫారెస్టు బ్లాక్‌లున్నాయి. వీటితో కడంబా, బెజ్జూరు కీలకంగా ఉండడం విశేషం. మంచిర్యాల జిల్లాలో పదిహేను ఏళ్ల క్రితం కవ్వాల్ అటవీ ప్రాంతాన్ని టైగర్ రిజర్వుగా ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులు చేశారు. ఈ ప్రాంతంలో స్థిర నివాసం ఉండడం లేదు. మహారాష్ట్రలోని తడోబా-అంధారి టైగర్ రిజర్వు నుంచి కవ్వాల్‌కు వచ్చి వెళ్లి పోతున్నాయి.

ప్రభావిత గ్రామాలపై..

కుమరం భీం టైగర్ కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటించటంతో ఇప్పుడు జిల్లాలో అందరి దృష్టి టైగర్ ప్రభావిత గ్రామాలపై పడింది. జిల్లాలో కాగజ్‌నగర్, వాం కిడి, పెంచికల్‌పేట మండలాల్లో పులుల సంచారం అధికంగా ఉంది. ఈ గ్రామాలన్నీ కూడా అడవులకు సమీపంగా ఉన్నాయి. ఈ గ్రామాల్లోని పశువులపై తరుచూ పులులు దాడులు చేసి చంపేస్తున్నాయి. పశువుల కాపరులు పులుల భయంతో అటవీ ప్రాం తంలోనికి పోయేందుకు జంకుతున్నారు. సమీప గ్రామాల్లో రైతులు వేలాది ఎకరాల్లో పంటలు వేశారు. పత్తిఏరివేతకు కూడా కూలీలు భయంతో వస్తున్నారు.

కారిడార్ ప్రాంతంగా ఉన్న..

ఈ రెండు టైగర్ రిజర్వుల మధ్య కారిడార్ ప్రాం తంగా ఉన్న కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ డివిజన్లలో పెద్దపులులు స్థిర పడుతున్నాయి. ఇందుకు కడంబాలో 12 గుహలు ఉన్నాయి. తాగునీటి వసతి, ఆహారం పుష్కలంగా ఉండడంతో మహారాష్ట్ర నుంచి నేరుగా ఈ ప్రాంతానికి పులులు వలస వచ్చి జన్మనిస్తున్నాయి. కాలక్రమేణ పులుల సంఖ్య ఈ మార్గంలో పెరుగుతుండడంతో టైగర్ కన్జర్వేషన్ రిజర్వు కోసం పీసీసీఎఫ్, చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ 2024 నవంబరులో ప్రతిపాదనలు పంపించారు. రాష్ట్ర వన్యప్రాణి బోర్డు పిబ్రవరిలో ఆమోదం తెలిపింది. కవ్వాల్ టైగర్ రిజర్వును మహారాష్ట్రలోని తడోబా-అంధారి టైగర్ రిజర్వుతో కలుపుతున్న కుమరం భీం టైగర్ కన్జర్వేషన్ రిజర్వుగా అటవీ శాఖ ప్రకటిస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ వన్యప్రాణి అభయారణ్యం, ఛత్తీస్‌గఢ్‌లోని ఇంద్రావతి టైగర్ రిజర్వుతో కలిపే ముఖ్యమైన కారిడార్ ఇది. పెద్దపులుల సంరోణ, అవాసానికి ఇది కీలకమైన ప్రాంతం కావ డం విశేషం.

ఈ అటవీ ప్రాంతంలో పెద్దపులులు, చిరుతపులులు, అడవి కుక్క, ఎలుగు బంటి, హైనా, అడవి పిల్లులు, నీలుగాయి, కుందేలు, జింకలు, దుప్పుల జంతువుల విస్తృత సముహం ఉంది. ఆసిఫాబాద్ డీఎఫ్‌వో సభ్య కార్యదర్శిగా 11 మంది సభ్యులతో కన్జర్వేషన్ రిజర్వుకు మేనేజ్‌మెంటు కమిటీని ఏర్పాటు చేశారు.

మూడు పులుల హతంతో..

కాగజ్‌నగర్ అటవీ పరిధిలో ఏడాదిలోనే మూడు పులులు హతమయ్యాయి. గతేడాది జనవరి 10న కాగజ్‌నగర్ దరిగాం, రింగరేట్ అటవీ ప్రాంతంలో అటవీ ప్రాంతంలో తరుచూ ఆవులు, మేకల మందపై పులులు దాడులు చేస్తుండడంతో రింగారేట్ గ్రామానికి చెందిన కొంత మంది చనిపోయిన ఆవుపై విష ప్రయోగం చేయడంతో రెండు పులులు మృత్యువాత పడటం రాష్ట్ర అటవీ శాఖ సీరియస్‌గా తీసుకున్న విషయం తెలిసిందే. ఎన్టీసీఏ బృందం పూర్తి వివరాలు సేకరించి ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై నివేదికలను సమర్పించడంతో ముగ్గురుపై వేటు వేశారు. ఈ సంఘటన మరువక ముందే ఈ నెల 14న పెంచికల్‌పేట మండలం ఎల్లూరులో వేటగాళ్లు అమర్చిన ఉచ్చుకు పెద్దపులి మృతి చెందింది. ఈ కేసులో కూడా 20 మందిపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు.

ఏరియా విస్తీర్ణం గుర్తింపు..

ఆసిఫాబాద్, సిర్పూరు నియోజకవర్గాల్లో టైగర్ కన్జర్వేషన్ రిజర్వుగా ఏర్పాటు చేసిన ఏరియా విస్తీర్ణాన్ని అధికారులు గుర్తించారు. ఆసిఫాబాద్‌లో 16,679. 50 హెక్టార్లు, కెరమెరిలో 9.952.93 హెక్టార్లు, రెబ్బెన లో 14,574.39 హెక్టార్లు, తిర్యాణిలో 16,357.29 హెక్టార్లు, కాగజ్‌నగర్ 17,475.50 హెక్టార్లుగా గుర్తించారు. సిర్పూరులో 27,155.96 హెక్టార్లు, కర్జెల్లిలో 15,543.16 హెక్టార్లు, బెజ్జూరులో 15,304.16 హెక్టార్లు, పెంచికల పేటలో 16,245.54 హెక్టార్లుగా ప్రకటించారు. ఇందు లో 78 రిజర్వు ఫారెస్టు బ్లాకులను గుర్తించారు. ఈ విషయమై అటవీశాఖ అధికారులను టైగర్ కన్జర్వేషన్ రిజర్వు విషయమై అడుగగా ఇంకా ఎలాంటి ఉత్తర్వు లు తమకు అందలేదని వివరించారు.

కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ

ఆసిఫాబాద్‌రూరల్, మే 31 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 40 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం సేకరిస్తున్నామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంచిర్యాలలో మంత్రి సీతక్క నిర్వహించిన సంక్షేమ పథకాల సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లాతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జూన్ 2వ తేదీ నుంచి 20 వరకు జిల్లాలోని పెంచికలపేట మండలం మినహాయించి మిగిలిన 14 మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన వారికి కేటాయించామని తెలిపారు. మొదటి విడతలో 1,669 ఇళ్లు, రెండో విడతలో 4చ100 ఇళ్ల కోసం లబ్ధిదారుల ఎంపిక చేశామని తెలిపారు. వానాకాలం పంటల సాగుకుఎరువులు, విత్తనాల కొరత లేకుండా చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. నకిలీ విత్తనాలు అక్రమ రవాణా జరగకుండా జిల్లాలో నాలుగు చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం జిల్లాలోని కిశోర బాలికల కొరకు ఇందిరమ్మ అమృత పథకం కింద పల్లీలు, చిరుధాన్యాలతో తయారు చేసిన చిక్కీలను పంపిణీ చేశారు. కాగా జిల్లాలో ఇంటర్మీడియట్‌లో మెరుగైన ఫలితాల్లో మెరుగైన సాధించిన నేపథ్యంలో మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేతో పాటు అదనపు కలెక్టర్ దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లాను అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో ఆర్డీవో లోకేశ్వరరావు, డీఆర్డీవో దత్తారావు, డీఏవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు వినియోగంతో అనారోగ్య సమస్యలు



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి అజయ్‌అల్లోల

సిర్పూర్(టి), మే 31 (ఆంధ్రజ్యోతి): పొగాకు వినియోగంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని జూనియర్ సివిల్ జడి అజయ్‌అల్లోల అన్నారు. పొగాకు నిర్మూలనపై శనివారం ి కోర్టు ఆవరణ నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ పొగాకును నిర్మూలించాలని చెప్పారు. పొగాకు అలవాటు వల్ల వారితో పాటు కుటుంబాలు నాశనమవుతాయని చెప్పారు. దీనిని సమాజంలో పొగాకు నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు కిశోర్‌కుమార్, కళ్యాణ్, మతీన్, శ్రీనివాస్, కౌటాల సీఐ ముత్యం రమేష్, ఎస్సై కమలాకర్, ఎక్సైజ్ ఎస్సై సురేష్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కోర్టు హాల్‌లో కాగజ్‌నగర్ డివిజన్‌లోని అన్ని పోలీసు అధికారులకు ఈ నెల 14వ నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌పై అవగాహన కల్పించారు. సమావేశంలో డీఎస్పీ రామానుజన్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాణాలు పోయినా భూములను వదులుకోం



పోడు భూమిలో బైఠాయించిన రైతుల కుటుంబసభ్యులు

పెంచికలపేట, మే 31 (ఆంధ్రజ్యోతి): ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూములను ప్రణాలు పోయిన వదులుకోబోమని రైతులు తమ కుటంబాలతో రాత్రి వేళల్లో అక్కడే భీష్మించుకున్నారు. బెజ్జూరు రేంజ్ పరిధిలోని జైహింద్‌పూర్ గ్రామ శివారులో శుక్రవారం అటవీ ప్రాంతంలో మొక్కలు నాటేందుకు వెళ్లిన అటవీ అధికారులను రైతులు అడ్డుకున్నారు. అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోక పోవడంతో రైతులు శుక్రవారం రాత్రి వారి కుటుంబాల్లోని మహిళలు చంటిపాపలతో పోడు భూముల్లోనే ఉన్నారు. చీకట్లో బిక్కు బిక్కు మంటూ పిల్లలను పట్టుకుని రాత్రంతా జాగరణ చేశారు. శనివారం కూడా అధికారులు అక్కడి నుంచి వెళ్లక పోవడంతో పోడు రైతులు కూడా అక్కడే ఉన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఈ భూ ములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని చెప్పారు. ఇప్పుడు అధికారులు మొక్కలు నాటి తమకు అన్యాయం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న డీపీవో భిక్షపతిగౌడ్

కెరమెరి, మే 31 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతిగౌడ్ అన్నారు. మండలంలోని కోటారి, రింగన్‌ఘాట్, సుర్దాపూర్, సాకడ, సాంగ్వీ గ్రామ పంచాయతీలను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అలాగే వర్షం నీరు నిలువ ఉండకుండా చూడాలని సూచించారు. నాళాలల్లో ఎప్పటికప్పుడు పూడిక తొలగించాలన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా మంచినీటి వనరులను ప్రతి రోజు పర్యవేక్షిం చాలన్నారు. గ్రామాల్లో వాటర్ ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని సూచించారు. వచ్చే వనమహోత్సవానికి నర్సరీల్లో మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో అంజద్‌పాషా, కార్యదర్శులు సతీష్, ప్రేంసాగర్, శ్వేత, తరుణ్, ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

అనాథ పిల్లలకు నిత్యావసరాలు అందజేత

సిర్పూర్(టి), మే 31 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బస్టాండు ఏరియాకు చెందిన తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు శనివారం మాజీ ఎమ్మెల్సీ ఫారూక్‌హుస్సేన్ నిత్యావసర సరుకులు అందజేశారు. మండల పర్యటనకు వచ్చిన ఆయన విషయం తెలుసుకుని బాధితుల ఇంటికి వెళ్లి బియ్యం, నగదు అందజేశారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా ఇన్‌చార్జి మంత్రి సీతక్కను కోరుతామని తెలిపారు. ఆయన వెంట టీయూడబ్ల్యూజే ఉపాధ్య క్షుడు జమీల్, నాయకులు ఇప్తెతుస్సేన్ పాల్గొన్నారు.

అక్రమంగా కేసు నమోదు



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం

సిర్పూర్(టి), మే 31 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలోని భజరంగ్‌దళ్, బీజేపీ నాయకులపై పోలీసులు అక్రమంగా కేసు నమోదు చేశారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం అన్నారు. మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాగజ్‌నగర్ పట్టణంలోని గోశాలకు తరలించిన పశువుల కేసులో అన్యాయంగా ఇరికించి పోలీసులు కేసు నమోదు చేశార న్నారు. భజరంగ్‌దళ్ సభ్యులు క్షమాపణ కోరినా కేసు నమోదు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఆయన వెంట నాయకులు శ్రీనివాస్, నానయ్య, అశోక్, సత్యనారాయణ, సాయి, ప్రశాంత్, అశోక్, తదితరులు ఉన్నారు.

విద్యుత్ స్తంభం తొలగించరూ



ఇబ్బందికరంగా ఉన్న విద్యుత్ స్తంభం

బెజ్జూరు, మే 31 (ఆంధ్రజ్యోతి): ప్రధాన రోడ్డుపై విద్యుత్ స్తంభం ఉండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రం లోని పాత బీసీ వసతి గృహానికి వెళ్లే రోడ్డుపై విద్యుత్ స్తంభం ఉండడంతో ట్రాక్టర్లు, ఇతర వాహ నాలు సైతం వెళ్లలేని పరిస్థితులు ఉన్నాయి. విద్యుత్ స్తంభం ఉండడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు సైతం నిలిచిపోతున్నాయి. విద్యుత్‌శాఖ అధికారుల స్పందించి స్తంభం తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

కెరమెరి, మే 31 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ భూమేశ్వర్ అన్నారు. స్థానికంగా శనివారం ఆయన మాట్లాడారు. ఈ నెల 3న జోడేఘాట్, బాబేఝరి, 4న పాట్నాపూర్, టోకెన్‌మోవాడ్, చాల్‌బాడీ, 5న మెట్టపిప్పిరి, 6న పార్ద గ్రామాల్లో ఉంటాయని చెప్పారు. 9న పరందోళి, కోటా, 10న కోటారి, కల్లెగాంతో పాటు 20వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో సదస్సులు నిర్వహంచనున్నట్లు తెలిపారు.

దహెగాం, (ఆంధ్రజ్యోతి): మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ మునావర్‌షరీఫ్ శనివారం తెలిపారు. ఈ నెల 3 నుంచి 20వ తేదీ వరకు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో రైతు వేదికల్లో భూ భారతి అవగాహన సదస్సులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజలు భూముల సమస్యలను దరఖాస్తు ద్వారా అందజేయాలని సూచించారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 3 నుంచి 20 తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని తహసీల్దార్ రహీముద్దీన్ తెలి పారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను సదస్సుల్లో పరిష్కరించనున్నామని తెలిపారు.

కౌటాల, (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో ఈ నెల 3 నుంచి 20 తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని తహసీల్దార్ ప్రమోద్ తెలిపారు. రెవెన్యూ సేవలను క్రమబద్ధీకరించడం, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను సదస్సుల్లో పరిష్కరించనున్నామని తెలిపారు.

తహసీల్దార్‌కు సన్మానం

రెబ్బెన, మే 31 (ఆంధ్రజ్యోతి): బీజేపీ మండల నాయకులు శనివారం తహసీల్దార్ సూర్యప్రకాష్‌ను కలిసి సన్మానించారు. అనంతరం పలు సమస్యలపై తహసీల్దార్ దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో మండ అధ్యక్షుడు మల్రాజు రాంబాబు, జిల్లా అధికార ప్రతినిధి కేసరి అంజనేయులు గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు గోలేం తిరుపతి, టౌన్ ప్రసిడెంట్ పసుపులేటి మల్లేష్, సీనియర్ నాయకుడు అలగం తులసిరాం, సచిన్ జైస్వాల్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకులు సైతం తహసీల్దార్ సూర్యప్రకాష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. మండలాభివృద్ధికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ సంజీవ్, వైస్ చైర్మన్ రంగు మహేష్, మాజీ సర్పంచి మధునయ్య, పోచమల్లు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, భరద్వాజ్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పగలు ఉక్కపోత..
రాత్రి వేళల్లో వర్షం

కాగజ్‌నగర్, మే 31 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు భరించలేని ఎండ తీవ్రత ఉంటుంది. సాయంత్రం కాగానే వాతావరణం ఒక్కసారిగా చల్లబడి వర్షం కురుస్తున్నది. దీంతో ఎండవేడిమి నుంచి ఉపశమనం పొందినట్టే అవుతుంది. వేడి తీవ్రతతో దాహం దాహం ఏర్పడుతుతోంది. ఎండ వేడిమి అధికంగా ఉండడంతో పక్షులు సైతం విలవిలలాడుతున్నాయి. ఇలా వాతావారణం మార్పులతో జలుబు, జ్వరాల బారిన పడుతున్నారని ప్రజలు చెబుతున్నారు.

కళాకారుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి



మాట్లాడుతున్న జేఏసీ నాయకుడు మురళీధర్ దేశ్‌పాండే

ఆసిఫాబాద్‌రూరల్, మే 31 (ఆంధ్రజ్యోతి): కళాకారుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని కళాకారుల జేఏసీ నాయకుడు మురళీధర్ దేశ్‌పాండే అన్నారు. శనివారం జక్కాపూర్ రామాలయంలో కళాకారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కళాకారుల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ నాయకుడు అరిగెల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ కళాకారులను అన్ని విధాలు ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కళాకారుల జేఏసీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి వెంకటచారి, కొమురయ్య, దత్తాత్రేయ, వెంకన్న, గంగాధరి, సత్తయ్య, రాజబాబు, బాపు చారి, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

నారాయణపూర్ వాసికి డాక్టరేట్

రెబ్బెన, మే 31 (ఆంధ్రజ్యోతి): రెబ్బెన మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన కొండగుర్లే కమలాకర్ సమాజాన్ని చైతన్య పరిచే కార్యక్రమాలకు గానూ డాక్టరేట్ పొందారు. కొన్నేళ్లుగా సమాచార హక్కు చట్టంపై, మానవ హక్కులపై, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సోషల్ ఆడిట్‌లో లబ్ధిదారులకు వారి హక్కులపై చైతన్యపర్చడం, సామాజిక కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధికి కమలాకర్ చేస్తున్న కృషిని గుర్తించి నేషనల్ లింబల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వారు ఈ నెల 26న హైదరాబాద్‌లో డాక్టరేట్‌ను అందజేశారు. కమలాకర్‌ను పలువురు అభినందించారు.

కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు

- సాంకేతిక సమస్యతో ప్రజల ఇబ్బందులు



రెవెన్యూ కార్యాలయంలో రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటున్న స్థానికులు

కాగజ్‌నగర్, మే 31 (ఆంధ్రజ్యోతి): కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు కాగజ్‌నగర్ రెవెన్యూ కార్యాలయంలో అధికంగా వస్తున్నాయి. కాగజ్‌నగర్ మున్సిపాల్టీలో 30 వార్డుల నుంచి అర్హత గలిన వారు దరఖాస్తులు చేసుకుంటున్నారు. గత కొన్నేళ్లుగా అమ్మనాన్నల వద్ద ఉంటూ పెళ్లిళ్లు చేసుకున్న కుమారులు ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాంటే అమ్మనాన్నల రేషన్ కార్డుల తొలగింపును చేపడుతున్నారు. అనంతరం కొత్త రేషన్ కార్డుకు అనుమతి ఇస్తున్నారు. కాగజ్‌నగర్ మున్సిపాల్టీ, మండలాల నుంచి ఇప్పటి వరకు 1,200 మేర దరఖాస్తులు చేసుకున్నారు. వీటిని పరిశీలించేందుకు పట్టణ ఆర్ఐ, రూరల్ ఆర్ఐకు బాధ్యతలు అప్పగించారు. వీరి వద్దకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హతల కలిగిన వారికి వెనువెంటనే అప్‌లోడ్ చేసి ఆన్‌లైన్ సైట్‌లో పొందు పరుస్తున్నారు. అయితే దరఖాస్తు దారులు ఆన్‌లైన్ నమోదు చేసేందుకు వెళ్లితే సర్వస్ బిజీ వస్తుండడంతో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఉమ్మడి ఫ్యామిలీ నుంచి తొలగించే ప్రక్రియ కూడా జాప్యం జరుగుతోందని పలువురు చెబుతున్నారు. రేషన్‌కార్డుల కోసం వచ్చిన నూతన ఫారాలను వెనువెంటనే క్లియరెన్స్ చేస్తున్నారు. రోజు 30 మంది దరఖాస్తులు చేసుకుంటున్నారు.

ఆదిమ గిరిజనుల దీక్షకు బీజేపీ నాయకుల మద్దతు

ఆసిఫాబాద్‌రూరల్, మే 31 (ఆంధ్రజ్యోతి): అటవీ భూములపై అటవీ అధికారుల వేధింపుల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మూడు రోజులుగా కలెక్టరేట్ ఎదుట గిరిజన భూ రక్షణ పోరాట సమితి, రాజ్‌గోండ్ సవా సమితి, గోండ్వానా పంచాయతీ రాయి సెంటర్ ఆధ్వర్యంలో గిరిజన సంఘాలు చేస్తున్న దీక్షలకు వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా చైర్మన్ అరిగెల నాగేశ్వర్‌రావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, అంగన్‌వాడీ సెంటర్ల నిర్మాణానికి కూడా అటవీ అధికారులు అనుమతులు ఇవ్వక పోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోడు సాగు పట్టాలు వచ్చిన రైతులను కూడా ఇబ్బందులకు గురి చేయడం సరైన విధానం కాదన్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వచ్చే గిరిజన సమస్యలపై పార్టీ పెద్దలతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గిరిజన సంఘాల రాష్ట్ర నాయకుడు అర్జు, ఆదివాసీ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

లింగాపూర్, మే 31 (ఆంధ్రజ్యోతి): లింగాపూర్ తహసీల్దార్‌గా నాగరాజుగౌడ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి పాటుపడుతామని తెలిపారు.

ఓపెన్ యూనివర్సిటీ పరీక్షలకు విద్యార్థులు సంసిద్ధంగా ఉండాలి

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ దత్తాత్రేయ



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: ఓపెన్ యూనివర్సిటి పరీక్షలకు విద్యార్థులకు మీరిచ్చే సూచనలు ఏంటి?

కోఆర్డినేటర్: ఓపెన్ యూనివర్సిటీ పరీక్షలు జూన్ 20 నుంచి నిర్వహించనున్నాం. విద్యార్థులు సంసిద్ధంగా ఉండాలి. ఓపెన్ యూనివర్సిటి పరీక్షల్లో మూడు సెమిస్టర్స్ ఉంటాయి. సెమిస్టర్ 2, సెమిస్టర్ 4, సెమిస్టర్ 6 పరీక్షలు జూన్ 20 నుంచి ఉంటాయి. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమ తమ ఒరిజినల్ ఆధార్ కార్డును తమ వెంట తెచ్చుకోవాలి. వెరిఫికేషన్ సమయంలో పరీక్షల నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి

ఆంధ్రజ్యోతి: విద్యార్థులకు పరీక్ష ఫీజు గడువు ఎప్పటి వరకు ఉంది?

కోఆర్డినేటర్: విద్యార్థులకు పరీక్ష ఫీజు గడువు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా మే 31తో ముగిసింది.రూ. 500 అపరాధ రుసుముతో జూన్ 5 వరకు పరీక్ష ఫీజు చెల్లించుకునే వెసులుబాటు ఉంది. విద్యార్థులు సకాలంలో ఫీజులు చెల్లించుకోవాలి. సైన్స్ విద్యార్థులు ప్రాక్టికల్ ఫీజు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.

ఆంధ్రజ్యోతి: విద్యార్థులకు ఓపెన్ యూనివర్సిటి పరీక్షలు, తదితర విషయాల్లో వచ్చే సమస్యలు, అనుమానాల నివృత్తికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

కోఆర్డినేటర్: విద్యార్థులకు ఓపెన్ యూనివర్సిటీ పరీక్ష ఫీజులకు గాని, ఏ ఇతర సమస్యల్లోనైనా ఇబ్బందులు ఎదురైతే కోఆర్డినేటర్ 9866398678 నంబర్‌లో సంప్రందించాలి. మొదటి, రెండో, మూడో ఏడాది విద్యార్థులు జూన్ 1, 8, 14, 15 తేదీల్లో కళాశాలలో నిర్వహించే థియరీ తరగతులకు తప్పకుండా హాజరు కావాలి.

- కాగజ్‌నగర్ టౌన్, ఆంధ్రజ్యోతి

బస్‌షెల్టర్లు లేక ప్రయాణికుల పాట్లు

● రోడ్ల పక్కనే బస్సుల కోసం పడిగాపులు ● పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



కొత్తగూడ కోటారి ఎక్స్‌రోడ్డులో చెట్టు నీడలో బస్సు కోసం వేచి చూస్తున్న ప్రయాణికులు

కెరమెరి, మే 31 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కెరమెరి, దహెగాం, బెజ్జూరు తదితర మండలాల్లో బస్ షెల్లర్లు లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. బస్సుల కోసం చెట్ల నీడలో, హోటళ్ల ముందు, రోడ్డుపై వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంది. ప్రయాణికుల సౌకర్యార్థం మంచినీరు, మూత్రశాలలు ఎక్కడ కనిపించడం లేదు. దీంతో విద్యార్థినులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి కోసం కనీసం చేతి పంపులు సైతం ఎక్కడ లేవు. కెరమెరి మండల కేంద్రంలో ఆర్‌అండ్‌బీ ప్రధాన రోడ్డు పక్కన ఉన్న వేప చెట్ల నీడలోనే ప్రయాణికులు బస్సుల కోసం గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

ఇతర ప్రాంతాలకు రాకపోకలకు..

జిల్లాలో ప్రయాణికులు ఇతర ప్రాంతాలకు చేరుకోవడానికి ప్రధానంగా రోడ్డు మార్గంపైనే ఆధారపడుతున్నారు. ఆయా మండలాల నుంచి ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రయాణిస్తున్నారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించడానికి రహదారులపై హోటళ్లు, దుకాణాలు, చెట్ల కింద వేచి ఉండాల్సిన పరిస్థితి ఉత్పన్నమైంది. ప్రయాణ ప్రాంగణాలు లేక రహదారులపై వేచి ఉండడం మైనర్ విద్యార్థులకు ఇబ్బంది నెలకొంది. విద్యార్థినులు పలు సందర్భాల్లో ఆకతాల ఆగడాలను ఎదుర్కొంటున్నారు.

రహదారులపైనే వేచి గంటల తరబడి ఉండడం మహిళ ఉద్యోగులు ఇబ్బందులు కలిగిస్తుంది. దీంతో పాటు ప్రయాణ ప్రాంగణాలు లేకపోవడం వల్ల ఆర్టీసీ ఆదాయానికి గండి పడుతుంది. ప్రయాణ ప్రాంగణాలు లేకపోవడం వల్ల ఆర్టీసీ బస్సుల కోసం వేచి ఉండడానికి ప్రయాణికులు ఆసక్తి చూపక పోవడంతో సమయానికి వచ్చే ప్రైవేటు వాహనాలలో ప్రయాణం సురక్షితం కానప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో వెళుతున్నారు. కెరమరి మండల కేంద్రంతో పాటు కొత్త గూడ, కోటారి ఎక్స్ రోడ్డు, సావర్‌ఖేడ ఎక్స్ రోడ్డు, మోడి ఎక్స్‌రోడ్డు, అనార్‌పల్లి ఎక్స్‌రోడ్డులతో పాటు ఆయా గ్రామాలను కలుపుకొని గ్రామ పంచాయతీలు అనుసంధానం చేసుకుని బస్ షెల్టర్లు నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ప్రహరీ నిర్మించినా..

సిర్పూర్(టి): మండల కేంద్రంలోని ఆర్టీసీ అధికారులు బస్టాండు స్థలం చుట్టు కేవలం ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టి అలాగే వదిలి వేశారు. మండల కేంద్రంలో బస్టాండు నిర్మాణం ప్రతిపాదన రెండు దశాబ్దాలుగా అమలుకు నోచుకోవడం లేదు. 2002లో అప్పటి టీడీపీ ఎమ్మెల్యే పాల్వాయి రాజ్యలక్ష్మి, ఎంపీ వేణుగోపాలచారిల హయాంలో బస్టాండు నిర్మాణం కోసం 538 సర్వే నంబరులో భూమిని కేటాయించారు. నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేశారు. అయినప్పటికీ ఆ సంస్థలో అప్పటి పాలకులు, ఆర్టీసీ అధికారులు నిర్మాణం చేపట్టలేదు.

దీని తరవాత 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం, 2014లో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది .2018లో అప్పటి మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఎంపీడీవో కార్యాలయం ముందు వృథాగా ఉన్న బీసీ బాలుర వసతి గృహం స్థలంను ప్రభుత్వంతో మాట్లాడి బస్టాండ్ నిర్మాణం కోసం కేటాయించారు. కొద్ది రోజులు అక్కడ బస్సులను నిలిచే విధంగా ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారు. అయినా ప్రయాణికులకు ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో నేటి వరకు కూడా రోడ్డుపైనే బస్సులు నిలుపుతున్నారు. రెండు నెలల క్రితం ఆర్టీసీ అధికారులు రూ.20 లక్షలు ఈ స్థలం చుట్టు ప్రహరి గోడ నిర్మాణం చేపట్టారు. ఇటీవల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ దండె విఠల్ బస్టాండు నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సారైనా హామీ అయినా నెరవేరుతుందా అని మండలవాసులు ఎదురు చూస్తున్నారు.



ఆర్టీసీ స్థలంలో నిర్మించిన ప్రహరీ

నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

ముగ్గురిపై కేసు నమోదు



అధికారులు పట్టుకున్న విత్తనాలు

భీమిని, మే 31 (ఆంధ్రజ్యోతి): భీమిని మండలంలోని బిట్టూరుపల్లి ప్రధాన రహదారిపై శనివారం భీమిని పోలీసులు దాడిలో గైసిల్ రకానికి చెందిన 44 కిలోల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు పట్టుకున్నారు. పట్టుకున్న విత్తనాలతో పాటు రూ. 50వేలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తాండూర్ సీఐ కుమార స్వామి భీమిని పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. నకిలీ పత్తి విత్తనాలను సరఫరా అవుతున్నాయనే పక్కా సమాచారంతో పోలీసులు బిట్టూరుపల్లి ప్రధాన రహదారి వద్ద వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో గజ్జెల సూర్యకాంత్ ఆటోలో సరఫరా చేస్తున్న నిషేధిత గైసిల్ 3వ రకానికి చెందిన నకిలీ విత్తనాలను భీమిని పోలీసులు పట్టుకున్నారు. వీరిని విచారించగా భీమిని మండలంలోని వెంకటాపూర్, వడాల గ్రామాలకు రెబ్బన మండలంలోని నంబాల గ్రామాల్లో ఈ విత్తనాలు అమ్మాల్సిందిగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు పూస సబ్బారావు ప్రమేయంతో ఆటో (టీజి 19 టీ 1637)ద్వారా గ్రామాల్లోకి సరఫరా చేస్తున్నామని నిందితులు తెలిపారు. పట్టుకున్న విత్తనాల విలువ లక్షా 54 వేల రూపాయల వరకు ఉంటుందన్నారు. పట్టుబడిన వారిలో వెంకటాపూర్‌కు చెందిన కోట శ్రీనివాస్, రెబ్బన మండలం నంబాలకు చెందిన రవిగౌడ్, ఆటో డ్రైవర్ సూర్యకాంత్ ఉన్నారు. నంబాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుగా పని చేస్తున్న పూస సుబ్బారావు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆటోను స్వాధీనం చేసు కున్నారు. విత్తనాలతో పట్టుబడ్డ ఇద్దరితో పాటు ఆటో డ్రైవర్‌పై కేసు నమోదచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. విత్తనాలను చాకచక్యంతో పట్టుకున్న భీమిని పోలీసులను సీఐ అభినందించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆయన వెంట భీమిని ఎస్సై విజయ్ కుమార్, వ్యవసాయాధికారి విజయ దుర్గా , కానిస్టేబుళ్లు తదితరులు ఉన్నారు.

నిరుపేదల కోసం మహాప్రస్థానం

మంచిర్యాల క్రైం, మే 31 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో నిర్మించిన మహా ప్రస్థానం(వైకుంఠధామం) నిరుపేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ శిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం మంచిర్యాల పట్టణంలో గల మహాప్రస్థానాన్ని కలెక్టర్లు, జిల్లా అటవీ అధికారి, శాసన మండలి సభ్యులు దండే విఠల్, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావుతో కలిసి సందర్శించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.



మహాప్రస్థానంను సందర్శించిన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు, ఎమ్మెల్సీ దండే విఠల్, అధికారులు

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

జన్నారం, మే 31 (ఆంధ్రజ్యోతి): శిథిలావస్థకు చేరిన మండలంలోని పొన్కల్ నుంచి ఉట్టిగూడ, బాదంపల్లి గ్రామాలకు వెళ్లే వంతెనల నిర్మాణానికి రూ.1.54కోట్లు మంజూరు కావడంతో కాంగ్రెస్ మండల నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీ మాట్లాడుతూ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ నిధులు మంజూరు చేయించడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో మాణిక్యం, సయ్యద్ ఇసాక్, కస్తూరి భూమన్న, కరుణాకర్, బెడద సత్తయ్య, రాకేశ్, రమేశ్ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్లు అప్పగింత

వాంకిడి, మే 31 (ఆంధ్రజ్యోతి): పోగొట్టుకున్న రెండు సెల్‌ఫోన్‌లను శనివారం బాధితులకు అందజేసినట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు. వాంకిడికి చెందిన ముస్తాఫా, చంద్రశేఖర్‌లకు చెందిన ఫోన్లు పడిపోయాయి. బాధితులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితులకు అందజేశారు.

పాఠశాలలకు పుస్తకాల పంపిణీ

కౌటాల, మే 31 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో శనివారం ఉచిత పాఠ్య పుస్తకాలను వివిధ పాఠశాలలకు ఎంఈవో హన్మంతు పంపిణీ చేశారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి అన్ని పాఠశాలలకు నూతన పాఠ్య పుస్తకాలు చేరుతాయని, తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

నిబద్ధత గల జర్నలిస్టు మునీర్

మందమర్రిటౌన్, మే 31 (ఆంధ్రజ్యోతి): నిబద్ధత గల జర్నలిస్టు తెలంగాణ ఉద్యమ నేత ఎండీ మునీర్ అని కార్మిక సంఘాల నాయకులు అన్నారు. శనివారం మందమర్రి ఏరియా లోని కేకే 5 గనిపై కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మునీర్ సంతాప సభ నిర్వహించారు. మునీర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం నిరంకుశ విధానాలపై పోరాటాలు సైతం చేసిన గొప్ప కార్మిక నాయకుడు కూడా మునీర్ అని, ఆయన ఆశయ సాధనకు పాటుపడాలన్నారు. కార్యక్రమానికి మునీర్ మిత్రుడు చందర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సుదర్శన్, రాజశేఖర్, కంది శ్రీనివాస్, సంపత్, నరేందర్, సదయ్య, ప్రసాద్, రామకృష్ణ, పాల్గొన్నారు.

నాణ్యమైన పంట కోసం వేసవి దుక్కులు తప్పనిసరి

మందమర్రిరూరల్, మే 31 (ఆంధ్రజ్యోతి): నాణ్యమైన పంట కోసం వేసవి దుక్కులు తప్పినసరి అని ఏఈవో ముత్యం తిరుపతి పేర్కొన్నారు. శనివారం మండలంలోని పొన్నారం గ్రామంలో శనివారం వేసవి దుక్కులపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ దుక్కులు చేసుకోవడం వల్ల భూమి గుల్లబారి పంట వేర్లు లోతుగా విస్తరిస్తాయని, దీంతో బలమైన పంట ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. తొలకరి వర్షాలు వచ్చినప్పుడు భూమిలోకి నీరు ఎక్కువగా ఇంకుతుందన్నారు. భూమి లోపల పొరల్లో శత్రు కీటకాలు దుక్కుల ద్వారా సంహరించవచ్చన్నారు. ఏఈవో కనకరాజు, పంచాయతీ కార్యదర్శి హరీష్, పెంచాల రాజలింగు, కారోబార్ బానేష్, పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

బెల్లంపల్లి, మే 31 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీలోని పలువార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ను శనివారం క్యాంప్ కార్యాలయంలో మాజీ కౌన్సిలర్లు, నాయకులు కలిశారు. మున్సిపాలిటీ కోసం ప్రత్యేక నిధులు కేటాయించి ప్రతి వార్డులో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి వార్డుకు వచ్చి సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇప్పటికే పలువార్డుల్లో బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేశామని తాగు నీటి సమస్య తలెత్తకుండా బోర్లను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రాజలింగు, నారాయణ, నెల్లి రమేశ్, శ్రీనివాస్, మూర్తి, నారాయణలు పాల్గొన్నారు

అనారోగ్యంతో బాలింత మృతి

వాంకిడి, మే 31 (ఆంధ్రజ్యోతి): వాంకిడి మండలం లింబారావుగూడకు చెందిన ఆత్రం అంబుబాయి(24) అనే బాలింత శనివారం అనారోగ్యంతో మృతి చెందంది. అంబుబాయి ఏడు నెలల గర్బిణి. శనివారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. అప్పటికే ఇంట్లో ప్రసవించింది. తల్లి, బిడ్డను వాంకిడి ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి బాగాలేక పోవడంతో ఆసిఫాబాద్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి అంభుబాయి మృతి చెందినట్లు నిర్ధారించారు. బిడ్డ బరువు తక్కువగా ఉండడంతో మంచిర్యాలకు తరలించారు.

జిల్లాలో 30 పోలీసు యాక్టు అమలు

ఆసిఫాబాద్‌రూరల్, మే 31 (ఆంధ్రజ్యోతి): శాంతిభద్రతల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ప్రశాంతా వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి జూన్ 1 నుంచి 30 వరకు జిల్లా అంతటా 30 పోలీసు యాక్టు అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 30 పోలీసు యాక్టు అమలులో ఉన్నందున ముందస్తు అనుమతులు లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నా, బహిరంగ సభలు తదితర ప్రజలు గుమికూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయకూడదన్నారు. నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి గొలిపే ఎటువంటి ఆయుధాలు కలిగి ఉండొద్దని సూచించారు. ప్రజా జనజీవనానికి ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారి తీసే ఇబ్బందకర ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి, లౌడ్ స్పీకర్లు, డీజేలు వంటివి నిషేధమని తెలిపారు.

పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం



ఓసీపీపై పదవీ విరమణ పొందిన ఉద్యోగలను సన్మానిస్తున్న అధికారులు

శ్రీరాంపూర్, మే 31 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్‌లోని పలు గనులు, విభాగాలలో శనివారం పదవీ విరమణ పొందిన ఉద్యోగులను అధికారులు ఘనంగా సన్మానించారు. ఆర్కే 6 గని మేనేజర్ తిరుపతి రిటైర్ అయిన సందర్భంగా ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆయన గనిని ప్రథమ స్థానంలో నిలిపారని కొనియాడారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు గరిగె స్వామి, తిరుపతి రాజు, భీమ్ రవి, సంతోష్ కుమార్, ఏల్పుల ప్రవీణ్,ఆర్కే 6 గనిపై నిర్వహించిన కార్యక్రమంలో మేనేజర్ తిరుపతి, ఏజెంట్ శ్రీధర్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య, టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, నాయకులు పొగాకు రమేష్, అన్వేష్‌రెడ్డి, ముస్కాల రఘ్, తదితరులు పాల్గొన్నారు. శ్రీరాంపూర్ ఓసీపీపై కేతిరెడ్డి రంగారెడ్డి, పన్యాల విష్ణువర్ధన్ రెడ్డి, తంగళ్లపల్లి రాంచందర్‌లను ప్రాజెక్ట్ అధికారి టి. శ్రీనివాస్ ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు, పిట్ కార్యదర్శి మోతె లచ్చన్న, రక్షణాధికారి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. ఆర్కే 7 గనిపై జరిగిన సన్మానం కార్యక్రమంలో హెచ్ఎంఎస్ బ్రాంచ్ సహాయ కార్యదర్శి సదిరం రాజేంద్రప్రసాద్, పిట్ కార్యదర్శి చెవుల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మీసాల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి ఏరియా ఖైరిగూడ ఓపెన్‌కాస్టులో శనివారం పదవీ విరమణ పొందిన కార్మికులు వడ్డేపల్లి కనకయ్య, సత్యనారాయణను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఉద్యోగుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గోలేటి బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శేషశైనారావు, సహాయ కార్యదర్శి మాల ఓదెలు, యూనియన్ నాయకులు సింహాద్రి, ధర్మయ్య, రమేష్, అల్లాటి కోటి, ఆవుల మల్లేష్, అశోక్, లవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీపీపీ ఉద్యోగుల పిల్లల విద్య కోసమే

సీబీఎస్ఈ పాఠశాల ఏర్పాటు

జైపూర్, మే 31 (ఆంధ్రజ్యోతి): ఎస్టీపీపీలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లల విద్య కోసం సింగరేణి ఆధ్వర్యంలో సీబీఎస్ఈ పాఠశాలను ఏర్పాటు చేశామని సింగరేణి జీఎం (ఎడ్యుకేషన్) శ్రీనివాస్ అన్నారు. ఎస్టీపీపీలో . శనివారం పర్యటించి పాఠశాల నిర్మించే ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. ఈ విద్యా సంవత్సరం తాత్కాలిక భవనంలో పాఠశాలను ప్రారంభించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. అనంతరం తాత్కాలిక భవనాన్ని సందర్శించారు. పవర్ ప్లాంట్‌లో పాఠశాల ఏర్పాటుకు డైరెక్టర్ సత్యనారాయణరావు ఎంతో సహకారం అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ ఈడీ చిరంజీవి, జీఎం శ్రీనివాసులు, సముద్రాల శ్రీనివాస్, అజాజు ల్లాఖాన్, పంతుల, అజ్మీర తుకారం, పాఠశాల హెడ్మాస్టర్ సుందర్‌రావు, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ సత్యనారాయణ పాల్గొన్నారు.



పాఠశాల స్థలాన్ని పరిశీలిస్తున్న జీఎం శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది

సింగరేణి సమాచారం

బెల్లంపల్లి ఏరియాలో 88 శాతం బొగ్గు ఉత్పత్తి



మాట్లాడుతున్న జీఎం విజయభాస్కర్‌రెడ్డి, పాల్గొన్న ఐఈడీ ఉజ్వల్ కుమార్‌బెహేరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి

రెబ్బెన, మే 31 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి ఏరియా ఖైరిగూడ ఓపెన్ కాస్టు ద్వారా మే నెలలో 88 శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించామని ఏరియా జనరల్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. గోలేటి టౌన్ షిప్‌లోని జీఎం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మే నెలలో 3.37 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం కాగా, 2.95లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి మాత్రమే సాధ్యమైనట్టు తెలిపారు. జూన్ నెలలో వందశాతం ఉత్పత్తి సాధించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని గనులు డిపార్టుమెంటులపై సంబంధిత అధికారులు ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఇందు కోసం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. అతిథులతో పాటు పాల్గొనే వారు ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఐఈడీ ఉజ్వల్ కుమార్ బెహెరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక

శ్రీరాంపూర్, మే 31 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ఉత్తమ అధికారిగా ఆర్కే 6 గనిలో పనిచేస్తున్న డిప్యూటీ ఎస్ఈ అందే శ్యామ్ కుమార్ ఎంపికయ్యారు. ఆయన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెంలోని ప్రధాన కార్యాలయంలో సింగరేణి సీఎండీ ఎన్. బలరాం చేతులమీదుగా సన్మానం పొందనున్నారు. అలాగే ఏరియా ఉత్తమ ఉద్యోగిగా ఆర్కే 6 గనిలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ నజీరుద్దీన్ ఎంపికయ్యారు. ఆయన ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ చేతుల మీదుగా సన్మానం పొందనున్నారు.

పదేళ్లలో సబ్‌ప్లాన్ నిధులు ఖర్చు చేయలేదు

» మేం వచ్చాక 17,169కోట్ల కేటాయింపు
» గిరిజనుల హక్కులు కాపాడేలా నల్లమల్ల డిక్లరేషన్ ఇచ్చాం: భట్టి విక్రమార్క
» గిరిజనుల హక్కులను రక్షించాలి: మీనాక్షి

కొత్తగూడెం, మే 31 (ఆంధ్రజ్యోతి): గత పదేళ్లలో రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ సర్కారు గిరిజనుల కోసం సబ్‌ప్లాన్ నిధులను ఏ మాత్రం ఖర్చు చేయలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.17,169కోట్లను కేటాయించామని డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కిన్నెరసానిలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న కాంగ్రెస్ తెలంగాణ ఆదివాసీ కార్యకర్తల సమ్మేళనం ముగింపు సమావేశం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. ప్రజాప్రభుత్వంలో సబ్‌ప్లాన్ నిధులను పారదర్శకంగా ఖర్చు చేస్తున్నామని చెప్పారు. గిరిజనుల అవసరాలేంటో తెలుసుకునేందుకు ఆ వర్గాలకు చెందిన నాయకులను ఒకచోట చేర్చి శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. అడవి బిడ్డలు ఆత్మగౌరవంతో జీవించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా సౌర జల గిరిజన వికాస పథకం తీసుకొచ్చిందని వెల్లడించారు. గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు నల్లమల్ల డిక్లరేషన్ తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నాటరాజన్ మాట్లాడుతూ.. గిరిజనుల చట్టాలను, హక్కులను పరిరక్షించి వారిని అన్నిరంగాల్లో ముందు వరుసలో నిలపాలన్నారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులన్నీ పరిరక్షించినప్పుడే వారు అభివృద్ధిలో ముందుకు వెళ్తారని, దీనికోసం కాంగ్రెస్ ఎల్లప్పుడు కృషి చేస్తుందన్నారు. పోడు భూముల్లో సాగు చేసుకుని జీవనం సాగించేందుకు అడవి బిడ్డలకు ఆర్థికంగా చేయూతనందించాలనిసూచించారు. పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనుల అభివృద్ధి, వారి సంక్షేమం



పాల్వంచలో ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

కోసం రూ.కోట్లాది నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నాడు ఇందిరాగాంధీ నుంచి ఇప్పటి సోనియాగాంధీ వరకు గిరిజనుల అభివృద్ధికోసం,వారిని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేస్తామని తెలిపారు. రాష్ట్రంలో విలువైన ప్రభుత్వ భూములను కాపాడేందుకు భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు.

ప్రభుత్వ పనితీరుపై మీనాక్షి ఆరా

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలతో మీనాక్షి నటరాజన్ శనివారం పాల్వంచలోని జెన్కో అతిథిగృహంలో అంతర్గత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ ఒక్కో ఎమ్మెల్యేతో వేర్వేరుగా మాట్లాడి.. వారి నియోజకవర్గాల్లో రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నట్టు సమాచారం. ఈ క్రమంలో ఆయా ఎమ్మెల్యేలు ప్రభుత్వ పని తీరు బాగానే ఉందని, రుణమాఫీ, రైతు బంధు పథకం అందరికీ అందలేదన్న వ్యతిరేకత కొంత ఉందని ఆమె వివరించినట్టు తెలిసింది.

కొందరు బీజేపీ సీనియర్లతో కేసీఆర్‌కు సంబంధాలు



» ఆ కారణంగానే పార్టీ అధ్యక్ష పదవి నుంచి బండిని తప్పించారు
» గత ఎన్నికల్లో కేసీఆర్ చెప్పిన వారే బీజేపీ అభ్యర్థులు: మహేశ్ గౌడ్

కొత్తగూడెం, మే 31 (ఆంధ్రజ్యోతి): బీజేపీ, బీఆర్ఎస్ మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరిందని, కొందరు బీజేపీ సీనియర్ నాయకులతో కేసీఆర్‌కు సంబంధాలున్నాయని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఆ సంబంధాల కారణంగానే బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి బండి సంజయ్‌ను తొలగించారన్నారు. రేపో.. మాపో.. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం కావడం ఖాయమని జోస్యం చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కిన్నెరసాని గురుకుల పాఠశాల ఆవరణలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదివాసీ గిరిజన కాంగ్రెస్ సమ్మేళనం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మహేశ్ గౌడ్ మాట్లాడారు. 'బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చెప్పినట్టే గత ఎన్నికల్లో కేసీఆర్ చెప్పినట్టుగానే బీజేపీ తమ అభ్యర్థులను నిలబెట్టింది. బీజేపీకి తెలంగాణలో పునాదులు లేవు.. ఆ పార్టీ ఇక్కడ అధికారంలోకి రావడం కలే.. రాష్ట్రంలో కాంగ్రెస్ బలంగా ఉంది. అన్ని వర్గాల ప్రజలకు చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో పార్టీ బలోపేతమవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల వల్ల.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తప్పనిసరిగా కాంగ్రెస్ 90 సీట్లు గెలుచుకుంటుంది' అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్.. ఒక్కటేనని బీజేపీ నేతలు చేస్తున్న ఆరోపణల్లో ఏ మాత్రం నిజం లేదని కొట్టిపారేశారు. బండి సంజయ్ మాటలను ప్రజలు నమ్మడం లేదని, ఆయన ఇంకా యువ మోర్చా నాయకుడిలా మాట్లాడటం సరికాదన్నారు.

అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ అభివృద్ధే లక్ష్యం: కేటీఆర్

హైదరాబాద్, మే 31(ఆంధ్రజ్యోతి): అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతమని, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఇంగ్లాండ్‌లోని వార్విక్ యూనివర్సిటీలో ప్రాగ్మటిక్ డిజైన్ సొల్యూషన్స్ లిమిటెడ్ (పీడీఎస్ఎల్) నాలెడ్జ్ సెంటర్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దిగ్గజ కార్పొరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలందించడం గర్వకారణం అన్నారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు దొరకాలని, అందుకోసం సర్వశక్తులు ఉపయోగిస్తామని చెప్పారు.

కేసీఆర్‌కు నోటీసులంటే.. తెలంగాణకు ఇచ్చినట్లే

ఆయనపై ఈగ వాలినా ఊరుకోం.. కాళేశ్వరం కమిషన్ నోటీసులకు వ్యతిరేకంగా 4న ఇందిరాపార్క్ వద్ద ధర్నా

» జాగృతి నూతన కార్యాలయం ప్రారంభం

హైదరాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. తెలంగాణ జాతిపిత అని, ఆయనకు నోటీసులు ఇవ్వడమంటే యావత్తు తెలంగాణకు నోటీసులిచ్చినట్లేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కేసీఆర్‌పై ఈగ వాలినా తాము ఊరుకోబోమని హెచ్చరించారు. కేసీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ ఒక కన్ను అయితే.. తెలంగాణ జాగృతి మరో కన్ను అని తెలిపారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఈ నెల 4న ఇందిరా పార్కు వద్ద మహాధర్నా చేపడుతున్నట్లు ప్రకటించారు. శనివారం బంజారాహిల్స్‌లోని తన నివాసం సమీపంలో తెలంగాణ జాగృతి నూతన కార్యాలయాన్ని కవిత ప్రారంభించారు. కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించిన అనంతరం బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గోదావరి జలాల్లో 200 టీఎంసీల హక్కు తెలంగాణకు ఉండాలని కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని తెలిపారు. "కాళేశ్వరం ద్వారా ఏటా 20 లక్షల ఎకరాలకు నీళ్ల అందించినందుకు కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారా? కోటి ఎకరాల మాగాణంగా తెలంగాణను చేసిందుకు నోటీసులు ఇచ్చారా ? రైతు బీమా, రైతు బంధు పథకాలను ప్రవేశపెట్టినందుకు ఇచ్చారా? తెలంగాణ ప్రజలకు మేలు చేసినందుకు ఇచ్చారా? అది కాళేశ్వరం కమిషనా? లేక కాంగ్రెస్ కమిషనా?"అని కవిత ధ్వజమెత్తారు. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం పట్ల ప్రతి తెలంగాణ బిడ్డ బాధపడుతున్నారని అన్నారు.



జాగృతి కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా పూజలు చేస్తున్న కవిత

నీళ్లు తరలించుకుపోతుంటే మాట్లాడరేం?

ఏపీ సీఎం చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టు నిర్మించి తెలంగాణ నీళ్లను తరలించుకుపోతుంటే సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడని పరిస్థితి ఏర్పడిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం అంత బలహీనంగా ఎందుకున్నారని, పక్క రాష్ట్రాల ప్రయోజనాల కోసం ఎందుకు పనిచేస్తున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు నదుల అనుసంధానాన్ని తుపాకులగూడెం నుంచి చేపట్టేలా ప్రతిపాదించారని, కానీ.. ఆనాడు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోకుండా ఇచ్చంపల్లి నుంచి చేపడతామని చెప్పిందని అన్నారు. కానీ, ఇప్పుడు పోలవరం నుంచి 200 టీఎంసీల గోదావరి నీళ్లను తరలించే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. జూన్ 2 నాడు సీఎం రేవంత్‌రెడ్డి ఈ అంశంపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కనీసం జై తెలంగాణ అనకపోవడం మన ఖర్మ అని, తెలంగాణ గ్రహచారం బాగాలేక రాష్ట్రానికి రేవంత్‌రెడ్డి సీఎం అయ్యారని కవిత వ్యాఖ్యానించారు. జై తెలంగాణ అనని వారికి, అమరవీరులకు నివాళులర్పించని వారికి సీఎం కుర్చీలో కూర్చొనే అర్హత లేదన్నారు. ఇప్పటికైనా రేవంత్ జై తెలంగాణ అనాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పిడికిలెత్తి బయటికి వస్తేనే తెలంగాణ వచ్చిందని, దానివల్లే ఇవాళ అధికారంలో ఉన్నామన్న విషయాన్ని వారు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఆ విషయాన్ని మరిచిపోయి కేసీఆర్‌కు నోటీసులివ్వడం దారుణమన్నారు. యువతకు స్వయం ఉపాధి కోసం ప్రారంభిస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం పేరు మార్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు ఎటువంటి సంబంధంలేని రాజీవ్‌గాంధీ పేరు పెట్టడం సరికాదన్నారు. అమరులు శ్రీకాంతచారి, యాదిరెడ్డి, ప్రజాకవి కాళోజీ, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరు పెట్టాలని సూచించారు. రాష్ట్ర శాసనసభ, శాసన మండలి ఆమోదించిన బీసీ బిల్లులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆమోదించకుండా తాత్సారం చేస్తోందని కవత మండిపడ్డారు. ఇటీవల ప్రధాని మోదీని సీఎం రేవంత్ రెడ్డి కలిసిన సమయంలో ప్రాజెక్టుల గురించి మాట్లాడారు తప్ప.. బీసీ బిల్లు మీద మాట్లాడలేదని ఆరోపించారు. బీసీ బిల్లును డీప్ ఫ్రిడ్జ్‌లో పెట్టే ప్రయత్నం చేస్తే బీజేపీకి సెగ తాకేలా పోరాటం చేస్తామని హెచ్చరించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే వరకు జాగృతి పోరాటం చేస్తుందని అన్నారు.

జాగృతి కమిటీల ఏర్పాటు..

మైనారిటీల హక్కుల కోసం కూడా జాగృతి పోరాటం చేస్తుందని కవిత ప్రకటించారు. జాగృతిలో మైనారిటీల హక్కుల కోసం ముస్లిం, సిక్కు, క్రిస్టియన్ విభాగాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. జాగృతి తరఫున ఎస్సీ, ఎస్టీ విభాగాన్ని ఏర్పాటు చేసి ఆ వర్గాల కోసం ఉద్యమిస్తామన్నారు. అయితే, తాము పోరాటాలు చేస్తుంటే కొంతమంది ఓర్వడం లేదన్నారు. తెలంగాణ కోసం బీజేపీ నాయకులు మాట్లాడకపోవడం దారుణమని, 8మంది ఎంపీలను గెలిపించినా కేంద్రం నుంచి రూపాయి తీసుకురాలేదని విమర్శించారు. గోదావరి జలాల్లో తెలంగాణ వాటాను కాపాడకపోతే తెలంగాణ జాగృతి పవర్ చూపిస్తామన్నారు. కాగా, తెలంగాణ జాగృతి కార్యాలయ కార్యదర్శిగా పొన్నమనేని బాలాజీరావును నియమిస్తున్నట్లు ఆ కార్యాలయం తెలిపింది.

బీజేపీతో పొత్తు ఉంటుందని ఏమార్చారు

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లోకి..

వచ్చినప్పుడల్లా కేసీఆర్ ఇదే చెప్పారు: సంజయ్



కరీంనగర్, మే 31(ఆంధ్రజ్యోతి, ప్రతినిధి): గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీలోని చాలా మంది ఎమ్మెల్యేలు బీజేపీతో టచ్‌లోకి వచ్చారని.. అలా జరిగిన ప్రతిసారీ కేసీఆర్ ఎమ్మెల్యేలతో సమావేశమై కమలంతో పొత్తు పెట్టుకుంటామని చెప్పి వారిని కాషాయ గూటికి రాకుండా చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. బీఆర్ఎస్ అంటేనే అవినీతి పార్టీ అని, కవితను అరెస్టు చేయకుండా ఉండటానికి బీజేపీతో కలవడానికి బీఆర్ఎస్ ప్రయత్నించిందని చెప్పారు. కుటుంబ పార్టీని తాము దగ్గరకు రానివ్వలేదని తెలిపారు. శనివారం కరీంనగర్‌లో సంజయ్ విలేకరులతో మాట్లాడారు. ఈటల రాజేందర్, హరీశ్‌రావు భేటీ విషయం తెలియదని, ఇదంతా కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా అని తెలిపారు. కవిత విషయంలోనూ అదే డ్రామా నడుస్తోందని చెప్పారు కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నిర్మాణ దర్శకత్వంలో కవిత పాత్రధారిగా చార్‌పత్తా సినిమా నడుస్తోందన్నారు. కవిత ఎపిసోడ్‌తో ప్రజలకు మేలు జరుగుతుందా..? అని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలపై చర్చ జరగకుండా చిట్‌చాట్‌ల పేరుతో ప్రజల దృష్టిని మళ్లించే కుట్ర జరుగుతోందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ముమ్మాటికీ దేశ ద్రోహమే అని సంజయ్ అన్నారు. సైన్యం ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా, పాకిస్తాన్ ఉగ్రవాదులను పెంచి పోషించేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. బీఆర్ఎస్ అవినీతి, కాళేశ్వరం ప్రాజెక్టు, డ్రగ్స్ ఫోన్ ట్యాపింగ్, ఫాంహౌస్, ఫార్ములా-ఈ రేసు కేసుల విషయంలో అరెస్టులు ఉంటాయని చెప్పి కాంగ్రెస్ మాట తప్పిందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని చూస్తున్నాయని, వాళ్లెన్ని కుట్రలు చేసినా అది జరగదని చెప్పారు. వేములవాడ రాజన్న ఆలయ పరిధిలో 18 గోవులు చనిపోవడంపై అధికారులు వ్యవహరిస్తున్న తీరు సరికాదని సంజయ్ అన్నారు.

పోడు రైతులకు పట్టాలివ్వాలి



మాట్లాడుతున్న ఏఐ కెఐఎంఎస్ నాయకులు

బెల్లంపల్లి, మే31(ఆంధ్రజ్యోతి): ఎన్నో సాగు చేసుకుంటున్న పోడు రైతులకు పట్టాలివ్వాలని అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి లాల్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని ఐఎఫ్‌టీయు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పోడు రైతులకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని షరతులులేని బ్యాంక్ రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. పోడు రైతుల కోసం ఆందోళనలు చేపట్టిన సమయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టాల పంపిణీకి అంగీకరించిందన్నారు నామమాత్రపు బోర్డు కమిటీలను ఏర్పాటు చేసి తూతూమంత్రంగా సర్వే చేపట్టారని, కొద్ది మందికి మాత్రమే పట్టాలు ఇచ్చి అన్యాయం చేశారన్నారు. వేల మంది అర్హులైన పోడు రైతులు ఉన్నారని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. అటవీశాఖ అధికారులు పోడు రైతులపై అక్రమకేసులు నమోదు చేయడం సరైందికాదన్నారు. పోడు రైతుల సమస్యల పరిష్కారం కోసం దశలవారిగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రత్నం తిరుపతి, రమేశ్, చంద్రన్న, తుకారాం, శంకర్, గోపాల్‌లు పాల్గొన్నారు.

కట్కం సుదర్శన్ వర్ధంతి

బెల్లంపల్లి, మే31 (ఆంధ్రజ్యోతి): మావోయిస్టు అగ్రనేత కట్కం సుదర్శన్ 2వ వర్ధంతిని శనివారం కుటుంబ సభ్యులు నిర్వహించారు. సుదర్శన్ చిత్రపటానికి పలువురు నాయకులు, ప్రజలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పలువురు మాట్లాడుతూ కన్నాల బస్తీకి చెందిన కార్మిక కుటుంబంలో పుట్టిన కట్కం సుదర్శ న్ విద్యార్థి దశలోనే పోరాటంలో అడుగుపెట్టాడన్నారు. సింగరేణి కార్మిక ఉద్యమం, రాడికల్ విద్యార్థి యువజన ఉద్యమాల్లో సుదర్శన్ కీలక పాత్ర పోషించా రన్నారు. రాష్ట్రఎస్సీ ఎస్టీ కమిషన్ మెంబర్ రేణికుంట్ల ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, ఆనంద్, సన్నిబాబు, రవికుమార్ పాల్గొన్నారు.

కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

రామకృష్ణాపూర్, మే31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 7వ వార్డులో గ్రామస్వరాజ్యం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని శనివారం మాజీ కౌన్సిలర్ సత్యం ప్రారంభించారు. మహిళలకు కుట్టు మిషన్ నేర్చుకోవడం ద్వారా స్వయంగా సాధికారిత సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్ర నిర్వాహకులు సంధ్య, కాంగ్రెస్ నాయకులు వేల్పుల సత్యం, కోమల పాల్గొన్నారు

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు యోగాపై అవగాహన

మంచిర్యాలకలెక్టరేట్, మే31 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ యోగా ఉత్సాహ సందర్భంగా మంచిర్యాలలోని డిస్ట్రిక్ట్ ఆసుపత్రి, ప్రభుత్వ ఆసుపత్రి నందు పేషెంట్లకు స్ట్రెస్ అండ్ ఆంగర్ మేనేజ్మెంట్, స్లీపింగ్ లెస్ మేనేజ్మెంట్, ఒత్తిడి సమస్యలను యోగా ద్వారా ఎలా పరిష్కారం చేసుకోవచ్చునో రోగులకు తెలిపారు. యోగాలో డి బ్రీతింగ్ ప్రాణాయామం, యోగ ఆసనాలు, ముద్ర, ఆహార అలవాట్లు, మనం ఇతరులతో మాట్లాడడం ద్వారా సమస్యను అధిగమించి బయటికి రావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా ఆయూష్ డాక్టర్ పద్మజా, మంచిర్యాల డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జి, ప్రభుత్వ ఆసుపత్రి ఆసుపత్రి వైద్యులు సునిల్‌కుమార్, మానసిక వైద్య నిపుణులు రామ్‌నాయక్, డాక్టర్ అనూహ్య పాల్గొన్నారు.

సాగు భూముల జోలికి వెళ్లొద్దు..

(5వ పేజీ తరువాయి)

ప్రత్యేకంగా కేటాయించామని తెలిపారు. ఈ నెల 2న అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసి, నిర్మాణం ప్రారంభించాలన్నారు.

ఎరువులు అందుబాటులో ఉంచాలి..

మంచిర్యాల ఎమ్మెల్యే పీఎస్సార్

వానాకాలం సీజన్ ప్రారంభమైనా రైతులకు సరిపడా ఎరువులు, విత్తనాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు అన్నారు. జిల్లాలో ప్రస్తుతానికి కేవలం 5 శాతం మాత్రమే ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఈ విషయంలో వ్యవసాయశాఖ విఫలమైందని అన్నారు. సకాలంలో ఎరువులు అందకపోతే రైతులు రోడ్డెక్కుతారని అన్నారు.

మున్సిపాలిటీలకు రూ. 50 కోట్లు కేటాయించాలి..

బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి నియోజక వర్గంలోని మున్సిపాలిటీల్లో టాయ్‌లెట్ల నిర్మాణం కోసం రూ. 50 కోట్లు కేటాయించాలని మంత్రిని ఎమ్మెల్యే గడ్డం వినోద్ కోరారు. నియోజకవర్గంలోని వేమనపల్లి, కన్నెపల్లి మండలాల్లో 40 ఏళ్లగా పోడు వ్యవసాయం చేస్తున్న రైతులను అటవీ అధికారులు అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. అనంతరం కిశోర బాలికలకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన మంత్రి కిశోర బాలికలకు ఇందిరమ్మ అమృతం పథకం కింద పల్లీలు, చిరుధాన్యాలతో తయారుచేసిన చిక్కీలు పంపిణీ చేశారు. సమావేశంలో మంచిర్యాల, బెల్లంపల్లి, ముథోల్ ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేంసాగర్ రావు, గడ్డం వినోద్, రామారావు పటేల్, శాసన మండలి సభ్యులు మల్క కొమురయ్య, దండే విఠల్, మంచిర్యాల, కుమరంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే, రాజార్షిషా, అభిలాష అభినవ్, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, గిరిజన సమగ్ర సంస్థ చైర్మన్ తిరుపతి, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ పాల్గొన్నారు.



బాలికకు చిక్కీ ప్యాకెట్లు అందజేస్తున్న మంత్రి

మంత్రికి ఘనస్వాగతం

మంచిర్యాలకలెక్టరేట్: రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క శనివారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయానికి సమీక్ష సమావశానికి హాజరైన నేపథ్యంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, ఇతరుల అధికారుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అధికారుల వెహికిల్ అలవెన్స్‌లు, ఇతర సమస్యలు పరిష్కరించాలని పలు అంశాలపై మంత్రి కి విన్నవించారు. బెల్లంపల్లి డీఎల్‌పీవో సప్తర్‌అలీఖాన్, జైపూర్, చెన్నూర్, బెల్లంపల్లి మండల పంచాయతీ అధికారులు, శ్రీపతిబాపు, అజ్మత్ అలీ పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీరాంపూర్, మే 31 (ఆంధ్రజ్యోతి) : ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనా (పీఎంఎస్ జీఎంబీవై) ఉచిత శిక్షణకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శ్రీరాంపూర్ ఐటీఐ ప్రిన్సిపాల్ సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. షార్ట్ టర్మ్ కోర్సుల్లో భాగంగా వారం పాటు గల శిక్షణకు తమ పేర్లను ఐటీఐలో సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు. వారికి మాత్రమే ఆన్ జాబ్ ట్రైనింగ్ (ఓజేటీ) పూర్తి చేయించి స్కిల్ డెవలప్‌మెంట్ కింద వారికి సర్టిఫికెట్ అందిస్తామన్నారు. ఐటీఐ ఎలక్ట్రిషియన్, ఎలక్ట్రానిక్స్ పూర్తి చేసిన/ చేస్తున్న వారు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

శివకేశవ స్వామి విగ్రహ ప్రతిష్ఠ



పూర్ణాహుతి నిర్వహిస్తున్న పండితులు

భీమిని, మే 31 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జగ్గయ్యపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శివకేశవ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు శనివారం కన్నుల పండుగగా నిర్వహించారు. రెండు రోజుల పాటూ నిర్వహించి ప్రతిష్ఠా క్రతువు శనివారంతో ముగిసింది. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనంతో ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా నవగ్రహ హోమం, మండప హోమాలు నిర్వహించారు. అనంతరం యంత్ర ప్రతిష్ఠ, దేవతా మూర్తుల ప్రతిష్ఠ, పూర్ణాహుతి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కా ర్యక్రమాలకు మూడు రోజుల పాటు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమాలు తాండూరు మండలం అచ్చలాపూర్‌కు చెందిన శ్యాంప్రణీత్ శర్మ వేద ప్రతిష్ఠా క్రతువును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

కష్టాలను ధైర్యంతో ఎదుర్కోవాలి

ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ పరికిపండ్ల అశోక్‌కుమార్

హాజీపూర్, మే31 (ఆంధ్రజ్యోతి): ఆత్మహత్యలకు పాల్పడవద్దని కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని వైఫల్యాలను వెక్కిరించి అఘాయిత్యాల ఆలోచనలను మానుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ పరికిపండ్ల అశోక్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం మండలం లోని గుడిపేట 13వ బెటాలియన్‌లో ఆత్మహత్యల నివారణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములతో కలిసి ఆత్మహత్యలపై రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ త్మహత్య చేసుకునే వ్యక్తుల పట్ల సమాజం సాంత్వన చేకూర్చి మానసిక ధైర్యం నింపాలని, తనకు ఎవరు లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలన్నారు. కష్టాల్లో ఉన్న వ్యక్తికి అన్ని దారులు మూసుకుపోయినప్పుడే ఆత్మహత్య ప్రయత్నమనే దారి తెరుచు కుంటుందని ఆ సమయంలో మేము ఉన్నామంటూ భరోసానిస్తే బయట పడతారని అన్నారు. బెటాలియన్ కమాండెంట్ రాములు మాట్లాడుతూ ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ 20 ఏళ్లుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటి వరకు 28 మంది జీవితాలను కాపాడడం అభినందనీయమన్నారు. ఇటీవల పోలీసు శాఖలో ఆత్మహత్యలు పెరుగుతున్న నేపథ్యంలో డీజీపీ ఆదేశాల మేరకు ఆత్మహత్యల నివారణ సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త గుమ్మడవెల్లి శ్రీనివాస్, అసిస్టెంట్ కమాండెంట్ కాళిదాసు, ఆర్ఐ, ఆర్ఎస్ఐ, హెడ్‌కానిస్టేబుల్, కాని స్టేబుల్లు, ఆరోగ్య మిత్ర ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పరికిపండ్ల అశోక్‌కుమార్

భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సు

దండేపల్లి, మే 31 (ఆంధ్రజ్యోతి): భూ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 3 నుంచి 20వ వరకు చేపట్టే రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండే సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లోని రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా మన్నారు. 3 నుంచి 20వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో నిర్వహించిన తేదీల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో డిప్యూటి తహసీల్దార్ విజయ ఆధ్వర్యంలో భూ సమస్యల మీద అర్జీలు స్వీకరిస్తామన్నారు. సదస్సులను తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

నెన్నెల, మే 31 (ఆంధ్రజ్యోతి) : నకిలీ విత్తనాలు విక్రయిస్తే సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని భీమిని ఏడీఏ సురేఖ హెచ్చరించారు. ఏవో పుష్పాల సృజనతో కలిసి శనివారం మండల కేంద్రంలోని పలు విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. విత్తన ప్యాకెట్ల నిల్వలు, ఎరువులు, పురుగు మందుల వాలిడిటీ, స్టాక్ రిజిష్టర్లు, బిల్ బుక్కులను పరిశీలించారు. షాపుల్లో ప్రభుత్వ అనుమతి ఉన్న విత్తనాలు, పురుగు మందులను మాత్రమే విక్రయించాలన్నారు. డీలర్లు నకిలీ విత్తనాలు, గడువుదాటిన మందులు అమ్మితే రైతులు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసిన వారు తప్పకుండా రసీదు తీసుకోవాలని సూచించారు.

రేచినిలో జిల్లా పంచాయతీ అధికారి పర్యటన

తాండూర్, మే 31 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రేచిని గ్రామంలో శనివారం జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు పర్యటించారు. పారిశుధ్య పనులను పరిశీలించి ముమ్మరంగా పనులను చేపట్టాలని, మురికి కాలువలను శుభ్రం చేయాలన్నారు. గ్రామంలో ప్లాస్టిక్ లేకుండా చూడాలన్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని కార్యదర్శి శ్రీనివాస్‌కు సూచించారు. నర్సరీలను పరిశీలించి మొక్కలను సంరక్షించాలన్నారు. ఆయన వెంట ఎంపీవో అనిల్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులు కేజీబీవీలో చేరండి

నస్పూర్, మే 31 (ఆంధ్రజ్యోతి) : నస్పూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ-30, బైపీసీ-30 సీట్లు ఉన్నాయన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు అడ్మిషన్ల కోసం సంప్రదించాలని విద్యాలయం ప్రిన్సిపల్ మౌనిక ఒక ప్రకటనలో తెలిపారు.

రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం

తహసీల్దార్ సంతోష్ కుమార్



నస్పూర్, మే 31 (ఆంధ్రజ్యోతి) : రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు చాలా వరకు పరిష్కారం అవుతాయని నస్పూర్ తహసీల్దార్ ఎస్. సంతోష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతిని అమలు చేయబోతుందన్నారు. కొత్తగా సర్వేయర్లను కూడా ప్రభుత్వం నియమించిందన్నారు. నస్పూర్ లో ఈ నెల 3,4 తేదీల్లో తాళ్లపల్లి, తీగల్ పహాడ్, 5,6 తేదీల్లో నస్పూర్, 10,11 తేదీల్లో సీతారాంపల్లి, సింగపూర్‌లో రెవెన్యూ గ్రామ సభలు జరుగుతాయని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: భూ వివాదాలు చాలా ఉన్నాయి..ఎలా పరిష్కరిస్తారు.

తహసీల్దార్: రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించి గ్రామ సభలో చర్చించి పరిష్కరిస్తాము. ప్రభుత్వం కొత్తగా సర్వేయర్లను నియమించింది. భూ కొలతల సమస్య ఉంటే దానిని కూడా తొందరగా పరిష్కారం చేసే అవకాశం ఉంటుంది.

ఆంధ్రజ్యోతి: ప్రభుత్వ భూముల్లో చాలా కోర్టు కేసులున్నాయి. వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటారు.?

తహసీల్దార్: ప్రభుత్వ భూములకు సంబంధించి కోర్టు కేసులు ఉన్నట్లయితే కౌంటర్ ఫైల్ దాఖలు చేస్తాము.

ఆంధ్రజ్యోతి: ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైనట్లు ఆరోపణలున్నాయి..?

తహసీల్దార్: ఎక్కడైనా ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే గుర్తించి కఠిన చర్యలు ఉంటాయి. ప్రభుత్వ భూమిని కాపాడేందుకు తమ వంతు కృషి చేస్తాము. కొత్తగా సర్వేయర్లను నియమించారు. భూ సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేస్తాము. కబ్జా చేసినట్లు తేలితే చర్యలు ఉంటాయి.

ఆంధ్రజ్యోతి: ధృవ పత్రాల జారీలో ఎలాంటి చర్యలు చేట్టారు..?

తహసీల్దార్: ప్రస్తుతం విద్యార్థులకు అవసరమైయ్యే కుల, ఆదాయ, నివాస ధృవ పత్రాల జారీకి చర్యలు చేపట్టాము. మీ సేవ నుంచి రాగానే పరిశీలించి విచారణ చేసి గడువులోపల అందిస్తాము. విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా ధృవ పత్రాలు తొందరగా ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాము.



ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క, పాల్గొన్న ఎమ్మెల్యేలు, కలెక్టర్లు



సాగు భూముల జోలికి వెళ్లొద్దు

- అటవీ అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు
- నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే పీడీ యాక్టు
- విత్తనాలు, ఎరువులు సకాలంలో రైతులకు అందాలి
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి
- ఉమ్మడి జిల్లాస్థాయి సమీక్షలో మంత్రి దిశానిర్దేశం

మంచిర్యాల, మే 31 (ఆంధ్రజ్యోతి): సాగులో ఉన్న భూముల జోలికి అటవీశాఖ అధికారులు వెళ్లవద్దని రాష్ట్ర రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఆదేశించారు. మంచిర్యాల కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం ధాన్యం కొనుగోళ్లు, ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, వానాకాలం సాగు సన్నద్ధతపై ఉమ్మడి జిల్లాస్థాయి సమీక్ష సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోడు వ్యవసాయం చేస్తూ ఎప్పటి నుంచో సాగులో ఉన్న వారిని అటవీ అధికారులు అత్యవసరంగా ఎలా అడ్డుకుంటారన్నారు. అవసరమైతే పంట చేతికి వచ్చిన తరువాత గ్రామాల్లో సమీక్షలు ఏర్పాటు చేసి, భూములను నిర్ధారించాలని సూచించారు. యాసంగి ధాన్యం సేకరణ చివరి దశకు చేరుకుందని, తడిసిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. అభివృద్ధి విషయంలో వివిధ పత్రికలు రాసే కథనాల్లో వాస్తవాలు ఉంటే సంబంధిత అధికారులు తప్పులను సరిదిద్దుకోవాలని, లేనిపక్షంలో రిజైండర్లు ఇవ్వాలని మంత్రి ఆదేశించారు.

నకిలీ విత్తనాలపై దృష్టి సారించాలి...

వానాకాలం సీజన్ ఈ సంవత్సరం ముందస్తుగా ప్రారంభమైందని, రైతులకు ఎరువులు, విత్తనాల విషయంలో ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ శాఖ అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు విక్రయిస్తూ, కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే నకిలీ, నిషేధిత విత్తనాలు, ఎరువులు విక్రయించే వారిపై పీడీ యాక్టు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ విషయమై కంపెనీల నిర్వాహకులు, డీలర్లతో సమావేశాలు నిర్వహించి, నకిలీ విత్తనాలు సరఫరా చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు.

వరద ప్రభావిత ప్రజలను అప్రమత్తం చేయాలి..

వర్షాకాలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రకృతి వైపరీత్య నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. నీటిపారుదల, వైద్య ఆరోగ్య, వ్యవసాయశాఖలు, సంబంధిత శాఖలతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని చేపట్టిన కార్యక్రమాలపై కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. జూన్ 12న విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న దృష్ట్యా పాఠశాలలు, వసతిగృహాలు సిద్ధం చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు రూ. 2 లక్షల రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, వేసవి సెలవులు ఇస్తామన్నారు.

సమస్యల పరిష్కారానికే భూ భారతి...

భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి నూతన ఆర్‌ఓఆర్ చట్టం-2025 లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో ఉమ్మడి ఆదిలాబాద్‌లోని ఒక్కో జిల్లాకు ఒక్కో మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేస్తామన్నారు. సమస్యలను ఈ నెల 2 నుంచి పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు.

పేదలకే ఇందిరమ్మ ఇళ్లు..

నియోజకవర్గానికి 3,500 చొప్పున రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కేటాయించామని తెలిపారు. అత్యంత పేదవారికి జాబితాలో చోటు కల్పిస్తామన్నారు. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పీవీటీజీలు, ఇతర ఆదివాసీలకు 5 వేల ఇందిరమ్మ ఇళ్లు..

మిగతా 7వ పేజీలో

బస్‌షెల్టర్లు లేక ప్రయాణికుల పాట్లు
- రోడ్ల పక్కనే బస్సుల కోసం పడిగాపులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

6 పోడు రైతులకు పట్టాలివ్వాలి
అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి లాల్‌కుమార్

7 కష్టాలను ధైర్యంగా ఎదుర్కోవాలి

పనులు త్వరగా పూర్తి చేయాలి

మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు



అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

లక్సెట్టిపేట, మే 31(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం పనులతో పాటు ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. శనివారం పట్టణంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న భవనాల పనులను నాయకులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాణ్యతతో పనులు చేపట్టాలని భవనాలు ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన విద్య వైద్యం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని సంవత్సరం లోపు కళాశాల నిర్మాణం పనులు పూర్తి చేశామని ఈఏడాది ప్రారంభం నుంచి తిరిగి భవనం ప్రారంభించి విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జీసీసీ చైర్మన్ కొట్నాక తిరుపతి, పార్టీ ప్రెసిడెంట్ ఆరీఫ్, ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలి

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజయ్య



సమావేశంలో మాట్లాడుతున్న రాజయ్య

మంచిర్యాలకలెక్టరేట్, మే31 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీలో ఉద్యోగం చేసి రిటైర్డ్ అయిన కార్మికులకు ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మార్క్స్‌భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు ఫుడ్‌సెక్యూరిటీ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, ఇతర ప్రభుత్వ పథకాలు వర్తింప చేయాలన్నారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని ఆరోగ్యం బాగలేని ఉద్యోగులకు తా ర్యాంక్‌లోని ఆసుపత్రిలోని వైద్య చికిత్సలు, సూపర్ లగ్జరీలో ప్రయాణానికి అనుమతి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాణిక్యం, రాష్ట్ర చీఫ్ వైస్ ప్రెసిడెంట్ బీఎల్ఎన్‌రావు, ఏఐటీ యుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు, ఎఎంఎస్ రెడ్డి, ఆనందం, బుచ్చిరెడ్డి, రాంచందర్, ముబారక్, హనుమంతరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రాథమిక విద్యకు గొడ్డలిపెట్టు

మంచిర్యాలక్రైం, మే31 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రాథమిక విద్యకు గొడ్డలిపెట్టు అని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆసంపల్లి రమేశ్, మోతె జయక్రిష్ణ అన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులు విరమించుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేస్తామని ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తూనే మరోవైపు పాఠశాలలో ఉపాధ్యాయుల సంఖ్యను కుదింపునకు ఉత్తర్వులు జారీ చేయడం ఏంటని ప్రశ్నించారు.

జిల్లా బాడ్మింటన్ క్రిడాకారుల ఎంపిక

మంచిర్యాలక్రైం, మే31(ఆంధ్రజ్యోతి): జిల్లా బాడ్మింటన్ క్రీడారుల ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు స్టార్ మంచిర్యాల జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు గాజుల ముకేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పుల్లూరి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 8న ఉమ్మడి జిల్లాలోని బ్యాడ్మింటన్ క్రీడారులు ఈ ఎంపిక పోటీల్లో పాల్గొనాలని తెలిపారు. అండర్ 11, అండర్-13, బాల బాలికలకు సింగిల్స్, అండ్ డబుల్స్‌లో ఎంపిక పోటీలు ఉంటాయని అండర్ 15, అండర్-17, అండర్ -19 మెన్, వుమెన్ విభాగాల్లో సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ మాస్టర్స్‌లో 35ప్లస్ నుంచి 75 ప్లస్‌వరకు బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపిక ఉంటుందని తెలిపారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు వయస్సు ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 9గంటలకు మంచిర్యాలలోని హైటెక్ సిటీలో గల మంచిర్యాల క్లబ్‌లో రిపోర్ట్ చేయాలని జిల్లా జట్టుకు ఎంపికైనవారిని రాష్ట్ర పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులు జూన్ 7వ తేదీ వరకు పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు కోసం 9849505695 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.



ఘనంగా పెద్ద పోచమ్మ కొలుపు

నస్పూర్, మే 31 (ఆంధ్రజ్యోతి) : నస్పూర్ పట్టణం ప్రశాంత్‌నగర్ (సీతారాంపల్లి రోడ్) లో పెద్ద పోచమ్మ, భూలక్ష్మి, మహాలక్ష్మి ల కొలుపు పూజలు శనివారం ప్రారంభమయ్యాయి. ఉదయం పచ్చని పందిరి కార్యక్రమంతో మొదలై ఆదివారం ఉదయం వరకు కొనసాగుతాయి. పంబాల పూజారి రావుల లక్ష్మన్ బృందం జమిడిక మోతలు, డప్పు చప్పుళ్లతో అంగరంగ వైభవంగా భూలక్ష్మి, మహాలక్ష్మి, పెద్ద పోచమ్మ కొలుపు మొదలైంది. ఈ సందర్భంగా కాలనీ వాసులు పెద్ద ఎత్తున మంగళ హారతులతో తరలివచ్చారు. దారి పొడవునా సాగిన ఊరేగింపులో పోతరాజుల డప్పుచప్పుళ్లతో విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఆదివారం ఉదయం గావు పిల్ల కార్యక్రమం జరుగనుందని నిర్వాహకులు తెలిపారు.

ప్రమాదకరంగా కంచె లేని ట్రాన్స్‌పార్మర్

దండేపల్లి, మే 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని మేదరిపేట గ్రామ పంచాయతీలో మదాపూర్‌లో ఎస్సీ కాలనీకి వెళ్లే రోడ్డు పక్కన ఇళ్ల మధ్య కంచె లేని విద్యుత్ ట్రాన్స్‌పార్మర్‌తో ప్రమాదం పొంచి ఉంది. నిత్యం ఈ రహదారి గుండా కాలనీవాసులు పనుల మీద వస్తుంటారు. రోడ్డుకు ఆనుకుని ఉండటంతో పాటు ఎలాంటి కంచె లేకపోవడంతో ప్రమాదంగా మారింది. విద్యుత్ అధికారులు పట్టించుకుని ట్రాన్స్‌పార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



ఇళ్ల మధ్య కంచె లేకుండా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి సాయికిరణ్



సదస్సులో మాట్లాడుతున్న జడ్జి సాయికిరణ్

లక్షెట్టిపేట, మే 31(ఆంధ్రజ్యోతి): ప్రజలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ముఖ్యంగా యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదని లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జ్ సాయికిరన్ అన్నారు. శనివారం ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవం సందర్భంగా పట్టణ మున్సిపాలిటీలోని మోదెల గ్రామంలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ఎంతోమంది చెడు వ్యసనాలకు అలవాటు పడి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని పొగాకు వాడటం వల్ల ఆరోగ్యం క్షీణించి క్యాన్సర్ లాంటి వ్యాధులు సంభవించి ప్రాణాలు కోల్పోతారన్నారు. అదే విధంగా ఈనెల 14న లక్షెట్టిపేట న్యాయస్థానంలో లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని క్షణికావేశంలో చేసిన తప్పులను ఇరు పార్టీలు కలిసి రాజీ కుదుర్చుకుంటే వాటిని పరిష్కరించి కొట్టివేయడం జరుగుతుందన్నారు. చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి సత్తన్న, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు సురేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రమేష్, న్యాయవాదులు, పోలీసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం..

టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చక్రపాణి



ర్యాలీ నిర్వహిస్తున్న యూటీఎఫ్ నాయకులు

లక్షెట్టిపేట, మే 31 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుండారపు చక్రపాణి అన్నారు. శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు టిస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బోధించేందుకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన ఉంటుందన్నారు. గ్రామాల్లో వాడ వాడన తిరుగుతు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల వసతిపై అవగాహన కల్పిస్తూ పిల్లలను చేర్పించే విధంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి గుర్రల రాజవేణు, ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, కార్యదర్శులు చంద్రమౌళి, నర్సయ్య పాల్గొన్నారు.

దండేపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని టీఎస్ యుటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుండారపు చక్రపాణి, గుర్రాల రాజావేణు పిలుపునిచ్చారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పలు గ్రామాలలో ప్రచార జాత నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఫీజుల భారం లేని ఉచిత విద్యను పొందాలని వారు సూచించారు. ఈ ప్రచారంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శులు చంద్రమౌళి, నర్సయ్య, పాల్గొన్నారు.

హాజీపూర్: తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కార్యదర్శులు గుండారపు చక్రపాణి, గుర్రాల రాజవేణులు పిలుపునిచ్చారు. శనివారం హాజీపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదలకు ప్రచార జాత కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కిరణకుమార్, కార్యదర్శులు చంద్రమౌళి, నర్సయ్యలు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా జాబ్‌మేళా

బీజేపీ సీనియర్ నాయకుడు వెరబెల్లి రఘునాథ్



మాట్లాడుతున్న ఫౌండేషన్ చైర్మన్, బీజేపీ నాయకుడు వెరబెల్లి రఘునాథ్

మంచిర్యాల కలెక్టరేట్, మే31(ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిండమే లక్ష్యంగా జాబ్ మేళా నిర్వహించామని బీజేపీ సీనియర్ నాయకుడు, రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ చైర్మన్ వెరబెల్లి రఘునాథ్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎఫ్‌సీఏ ఫంక్షన్‌హాల్‌లో యువతకు జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎస్‌సీ, ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్హతగల యువతి, యువకులకు 260 మందికి ఉపాధి కల్పించినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌కు చెందిన ఎంఎస్ఎన్‌ఫార్మ, ఐటీసీ, న్యూలాండ్ సంస్థల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించి యువతను ఉద్యోగాలకు ఎంపిక చేశారన్నారు. జిల్లాలో నిరుద్యోగ యువత అధైర్యపడాల్సిన అవసరం లేదని ఎలాంటి విద్యార్హత ఉన్న వారికి తగిన విధంగా తమ సంస్థ ఉపాధిని కల్పిస్తూ అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్, పెద్దపల్లి పురుషోత్తం, ఎనగందుల క్రిష్ణమూర్తి, జోగుల శ్రీదేవి, రాజ్‌కుమార్, హరిక్రిష్ణ, బింగి ప్రవీణ్, సత్యనారాయణ, నేరడిగొండ శ్రీనివాస్, చిరంజీవి, పాల్గొన్నారు.

రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు

మంచిర్యాల కలెక్టర్, మే31 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఈ నెల 2న సోమవారం నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ హాజరుకానున్నారు. ఆదివారం మంచిర్యాలకు చేరుకొని సీసీసీ నస్పూర్‌లోని గెస్ట్‌హౌస్‌లో బస చేయనున్నారు. ఈ నెల 2న ఉదయం 9.30గంటలకు కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించే రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించి సందేశం ఇవ్వనున్నారు. ఈమేరకు జిల్లా ఇన్‌చార్జి ఒక ప్రకటనలో తెలిపారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీరాంపూర్, మే 31 (ఆంధ్రజ్యోతి) : ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనా (పీఎంఎస్‌జీఎంబీవై) ఉచిత శిక్షణకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శ్రీరాంపూర్ ఐటీఐ ప్రిన్సిపాల్ సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. షార్ట్‌టర్మ్ కోర్సులో భాగంగా వారం పాటు గల శిక్షణకు తమ పేర్లను ఐటీఐలో సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు. వారికి మాత్రమే ఆన్ జాబ్ ట్రైనింగ్ (ఓజేటీ) పూర్తి చేయించి స్కిల్ డెవలప్ మెంట్ క్రింద వారికి సర్టిఫికెట్ అందిస్తామన్నారు. ఐటీఐ ఎలక్ట్రిషియన్, ఎలక్ట్రానిక్స్ పూర్తి చేసిన/చేస్తున్న వారు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.